క్లుప్తంగా

ఓటింగ్ విధానంపై అవగాహన



నవాబుపేట: ఈవీఎంలో ఓటింగ్ విధానంపై ప్రజలకు బుధవారం అధికారులు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి కృష్ణకిషోర్ ఆధ్వర్యంలో కాకర్లపహాడ్, సిద్దోటం, తీగలపల్లి గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించారు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జానంపేటలో పంటల పరిశీలన



అడ్డాకుల: మూసాపేట మండలం జానంపేట గ్రామంలో రైతులు సాగు చేసిన వరి పంటలను బుధవారం ఏరువాక కేంద్రం సమన్వయ కర్త భరత్‌భూషన్ పరిశీలించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. క్లస్టర్ ఏఈఓ శివలీల, రైతులు పాల్గొన్నారు.

వీరుల త్యాగాలను స్మరించుకుందాం



అడ్డాకుల: దేశం కోసం ప్రాణాలర్పించిన వీరుల త్యాగాలను స్మరించుకుందామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవీందర్‌రెడ్డి అన్నారు. ప్రధాని పిలుపు మేరకు తుంకినీపూర్, సంకలమద్ది గ్రామాల్లో మేరి మట్టి, మేరా దేశ్ కార్యక్రమాన్ని చేపట్టి మట్టిసేకరణ చేశారు. హరినాథ్‌గౌడ్, రవీందర్, చంద్రశేఖర్ రెడ్డి, రవీందర్‌గౌడ్, రాములు, విష్ణు, మధు, చెన్నకేశవులు తదితరులు ఉన్నారు.
హన్వాడ: మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ నాయకులు మట్టిని సేకరించారు. మండల అధ్యక్షుడు వెంకటయ్య, జిల్లా కార్యదర్శి కొం డాబుచ్చిరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీలో ప్రభుత్వం విఫలం



కోయిల్‌కొండ: గొర్రెల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నాయకులు అన్నారు. ఈ మేరకు బుధవారం కొత్లాబాద్‌లో ప్రధాన రోడ్డుపై కుర్వయాదవులు ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొని వారికి మద్దతు తెలిపారు. రాజమల్లయ్యయాదవ్, గొల్లబాబుయాదవ్, ఉపసర్పంచ్ వెంకటయ్య, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్వశిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: సర్వశిక్షఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేష్, రవికుమార్‌లు పేర్కొన్నారు. ఈమేరకు జిల్లా కేంద్రంలో సర్వశిక్ష ఉద్యోగులు గత 14 రోజులు నిరసన చేపడుతున్న నేపథ్యంలో వారికి యూటీఎఫ్ నాయకులు సంఘీభావం తెలిపారు. హేమంత్‌కుమార్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల వెనుక పరిశ్రమ వ్యర్థాల డంపింగ్

అడ్డాకుల: మూసాపేట మండలం వేముల గ్రామంలో పాఠశాల వెనుక ఉన్న యార్డులో పరిశ్రమ వ్యర్థాలను డంపింగ్ చేస్తున్నారు. గ్రామానికి సమీపంలో ఉన్న ఓ పరిశ్రమ నిర్వాహకులు అక్కడ వెలువడే ప్లాస్టిక్ వ్యర్థాలను ట్రాక్టర్లలో తీసుకువచ్చి యార్డులో వేసి కాలుస్తుండటంతో దుర్వాసనతో కూడిన పొగ వస్తోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వీటి మూలంగా విద్యార్థులు సైతం ఇబ్బందులు పడుతున్నట్లు 5,10వ వార్డు సభ్యులు విష్ణు, లావణ్య తెలిపారు. పరిశ్రమ వ్యర్థాలను డంపింగ్ యార్డులో వేయకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. కాగా వ్యర్థాలను డంపింగ్ యార్డులో వేయడం సరి కాదని విషయం జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని అధికారులు పేర్కొంటున్నారు.



అర్హులందరికీ 'డబుల్' ఇళ్లు



లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- లబ్ధిదారులకు పట్టాల పంపిణీ

జడ్చర్ల టౌన్/జడ్చర్ల: పూర్తి పారదర్శకంగా డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీ చేపడుతున్నామని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం పట్టణంలో కావేరమ్మపేటలో నిర్మించిన 120 డబుల్ బెడ్‌రూంల పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో అర్హులందరికీ డబుల్‌బెడ్‌రూంలు అందజేస్తామన్నారు. కావేరమ్మపేటలో 120మంది లబ్ధిదారులకు సొంత ఇంటి కల నెరవేరిందన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిందన్నారు. అధికారులు పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేశారన్నారు. విడతల వారీగా ప్రతి ఒక్క అర్హుడికి ఇల్లును అందజేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. తొమ్మిదేళ్లుగా అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. ఎన్నికల సమయంలో అన్ని పార్టీల వాళ్లు వచ్చి ఉచిత హామీలు ఇచ్చి మోసం చేసే ప్రయత్నం చేస్తారన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. సంక్షేమం అభివృద్ధిలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. పథకాలు, అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి, వైస్‌చైర్‌పర్సన్‌పాలాది రామ్మోహన్, తహసీల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.
బాలానగర్: ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి బుధవారం మండలపరిధిలో ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. పోచమ్మగడ్డ తండా బీటీ, సీసీ రోడ్లు, పెద్ద ఎల్కతండా, చిన్నరేవల్లిలో సీసీ రోడ్డు, జీపీ, ప్రాథమికోన్నత పాఠశాల భవనాలు, ఆరోగ్య సబ్ సెంటర్, రచ్చబండ ప్రాంగణాన్ని ప్రారంభించి మాట్లాడారు. పాలమూర్ ఎత్తిపోతల ఆలస్యానికి కాంగ్రెస్ నాయకులే కారణమన్నారు. అదేవిధంగా 30మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. చిన్నరేవల్లిలో పలువురు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. ఆయా కార్యక్రమాల్లో జీసీసీ చైర్మన్ వాల్యానాయక్, డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, జెడ్పీటీసీ కల్యాణి, వైస్ ఎంపీపీ వెంకటచారి, సర్పంచ్‌లక్ష్మి, ఎంపీటీసీ సుగుణమ్మ పాల్గొన్నారు.

నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి



మాట్లాడుతున్న జెడ్పీచైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి

చిన్నచింతకుంట: గ్రామాలల్లో నీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని జెడ్పీచైర్ పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి అన్నారు. చిన్నచింతకుంట గ్రామానికి నూతన నీటి బోరుపంపు ఏర్పాటుకు బుధవారం గ్రామ సమీపంలో ఊకచెట్టువాగులో అధికారులతో కలిసి పరిశీలించారు. అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి చర్యలు చేపట్టాలన్నారు. ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్) : జిల్లా వ్యాప్తంగా ఉన్న స్కూళ్ల పనిచేసే స్వీపర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గట్టన్న డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డికి అందజేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రాయుడు, టీఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

'సాయిచంద్ చిరస్థాయిగా నిలిచిపోయాడు'



అడ్డాకుల: సాయిచంద్ జయంతిని అడ్డాకులలో బుధవారం సాయంత్రం బీఆర్ఎస్ యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సాయిచంద్ భార్య, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ వేద రజనీ కార్యక్రమానికి హాజరై అంజలి ఘటించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల గుండెల్లో సాయిచంద్ చిరస్థాయిగా నిలిచి పోయారని అన్నారు. సర్పంచ్ కిషన్‌నాయక్, యువకులు బాలరాజు, మహేష్, నర్సింహ్మ, శ్రీనివాస్, శ్రీధర్, రవి, రాజేందర్ తదితరులు ఉన్నారు.
భూత్పూర్ : మండల కేంద్రంలోని చౌరస్తాలో బుధవారం ఉద్యమ నాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ దివంగత సాయిచంద్ జయంతి వేడుకలను బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్, సీనియర్ నాయకులు నారాయణ గౌడ్, మురళీధర్ గౌడ్, నర్సింహులు గౌడ్, ఎం.డి.యాసీన్, నర్సింహులు, సురేష్ గౌడ్, గడ్డం రాములు పాల్గొన్నారు.
రాజాపూర్: మండల పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కొప్పెరి బచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. జడ్చర్లలోని సత్యేశ్వర ఆశ్రమంలో అన్నదానం చేశారు. బంగారి వెంకట్ నరహరి, సత్యయ్య, అచ్చయ్య ఉన్నారు.
మహమ్మదాబాద్/గండేడ్: జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ మాధవి ఆయాగ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వైస్‌ఎంపీపీ ఈశ్వర్‌గౌడ్, పెంట్యానాయక్, సర్పంచ్‌లు పుల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



రాచాలలో బహుమతులతో విద్యార్థులు



భూత్పూర్‌లో..

అడ్డాకుల: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ఎంపీపీ నాగార్జున్‌రెడ్డి అన్నారు. రాచాలలో బుధవారం ఎస్‌జీఎఫ్ క్రీడలను ప్రారంభించారు. అండర్–14, అండర్–17 విభాగంలో పోటీలను నిర్వహించారు. వాలీబాల్‌లో కందూర్, రాచాల, ఖోఖోలో రాచాల, పొన్నకల్ జట్లు గెలుపొందాయి. విజేతలకు బహుమతులను అందజేశారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను జిల్లా పోటీలకు ఎంపిక చేశారు. విండో అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, సర్పంచ్ పాశం తిరుపతయ్య, హెచ్‌ఎం ఫయాజొద్దీన్, పీఈటీలు రాజవర్ధన్‌రెడ్డి, శ్రీనివాసులు, ప్రమీల, విజయభాస్కర్, బస్వరాజు, అంజిలయ్యగౌడ్, ప్రసన్న తదితరులు ఉన్నారు.
కోయిల్‌కొండ: క్రీడల్లో యువకులు రాణించాలని జెడ్పీటీసీ విజయ్‌భాస్కర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నతపాఠశాలలో అండర్–14, –17 క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఎంపీడీఓ జయరాములు, హెచ్‌ఎం వెంకటాజీ, పీఈటీ సోమ్లానాయక్, నాయకులు భీంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.
భూత్పూర్ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో భూత్పూర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండలస్థాయి క్రీడల ముగింపు కార్యక్రమంలో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. నాయకులు మురళీధర్ గౌడ్, గడ్డం రాములు, గడ్డం ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.
జడ్చర్ల టౌన్: పట్టణంలోని బాదేపల్లి జెడ్పీహైస్కూల్‌లో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన క్రీడలను మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి ప్రారంభించారు. కౌన్సిలర్ రఘురాంగౌడ్, పీడీ రాంకల్యాణ్, పీఈటీలు పాల్గొన్నారు.

గణనాథుడికి డీఐజీ పూజలు



మహబూబ్‌నగర్ క్రైం: జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడికి బుధవారం గద్వాల జోగులాంబ జోన్–7 డీఐజీ ఎల్.ఎస్ చౌహాన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం డీఐజీకి తీర్థప్రసాదాలు అందజేశారు.

అన్నదానం

జడ్చర్ల టౌన్: వినాయక ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని 14, 17, 27 వార్డులతోపాటు పలు ఉత్సవ మంటపాల వద్ద బుధవారం అన్నదానం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బాధ్యతగా వ్యవహరించాలి



మాట్లాడుతున్న కేఎస్ రవికుమార్

పాలమూరు: ప్రతిఒక్కరూ సమాజంలో బాధ్యతగా వ్యవహరించాలని అన్ని రంగాల్లో పరిశోధనలు జరపాలని జేపీఎన్‌సీఈ కళాశాల చైర్మన్ కె.ఎస్ రవికుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పారిశ్రామిక వాడలోని సీనియర్ సిటిజన్ ఫోరం కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ఫోరం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యారంగం అభివృద్ధి చెందితే ప్రతి విద్యార్థికి మంచి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు అయిన శ్రీధర్, శైలజను శాలువ జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ నటరాజ్, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు, కార్యదర్శి నాగభూషణం, రాజసింహుడు,అశోక్, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల తీరుపై అసంతృప్తి



గండేడ్ సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి

గండేడ్/మహమ్మదాబాద్: మండల కార్యాలయంలో బుధవారం ఎంపీపీ మాధవి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కొంతమంది ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు సమావేశానికి హాజరుకాలేదు. సమావేశం ప్రారంభం కాగానే ధర్మాపూర్, గోవింద్‌పల్లి గ్రామాలకు మిషన్‌భగీరథ నీరు రాకపోవడంపై అధికారుల నిర్లక్ష్యమే కారణమని సర్పంచ్‌లు మండిపడ్డారు. మండలంలో విద్యుత్ సమస్యలు చాలా ఉన్నాయని అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు సభ్యులు తెలిపారు. పంచాయతీ వర్కర్లకు వేతనాలు ఇవ్వలేక అవస్థలు పడుతున్నామని పలువురు సర్పంచ్‌లు పేర్కొన్నారు. అధికారులు హాజరుకాకపోవడంపై కలెక్టరుకు ఫిర్యాదు చేస్తామన్నారు. తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రుణమాఫీలో ఎలాంటి స్పష్టత లేదని రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ అవస్థలు పడుతున్నారని వాపోయారు. అదేవిధంగా రెండు మండలాలను మహబూబ్‌నగర్‌లో కలిపి యువతకు తీవ్ర నష్టం చేశారని తిరిగి వికారాబాద్‌లో కలపాలని సర్పంచ్‌లు జితేందర్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి సభదృష్టికి తీసుకువచ్చారు. ఏకగ్రీవంగా మండల తీర్మానం చేశారు. ఎమ్మెల్యే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ ఈశ్వర్‌గౌడ్, మండల కోఆప్షన్ సభ్యుడు సలీం, ఎంపీడీఓ రూపేందర్‌రెడ్డి, తహసీల్దార్‌లు నాగలక్ష్మి, యేసయ్య తదితరులు పాల్గొన్నారు.

సమాచారం ఇవ్వడం లేదు



హన్వాడ: మండల సర్వసభ్య సమావేశం ఈసారి సభ్యుల కోరం ఏర్పడకపోవడంతో జాప్యానికి దారితీసింది. మరోవైపు సర్పంచ్‌లు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. బుధవారం జరిగిన సమావేశంలో మండలంలోని ఆయా గ్రామాల్లో మహిళా సంఘాల సమావేశంపై సమాచారం ఇవ్వడం లేదని ఎంఎంఎస్ అధికారుల తీరుపై సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బాలాగౌడ్, సర్పంచ్‌లు అసంతృప్తి వ్యక్తం చేశారు. అటవీ శాఖ అధికారి నివేదిక వినిపించే ప్రయత్నం చేయగా అసహనం వ్యక్తం చేశారు. గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమంపై సమాచారం ఇవ్వడం లేదన్నారు. ఎంపీటీసీలు సమావేశం ప్రారంభానికి ముందు అలక వహించారు. మండలంలో తమకు ప్రాధాన్యమేదని అసహనం వ్యక్తం చేశారు. ఈవిషయంపై కలుగజేసుకున్న ఎంపీపీ బాల్‌రాజు ఎంపీటీసీలను సముదాయించి, సభ ప్రారంభానికి సహకరించాలని కోరారు. ఒక్కొక్కరుగా సభకు హాజరయ్యే సరికి సమావేశం ఆలస్యంగా మొదలైంది. ఎంపీడీఓ ధనుంజయగౌడ్, తహసీల్దార్ కిష్టునాయక్, ఎంపీఓ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

మా గల్లీకా గణేశుడు

స్టేషన్ మహబూబ్‌నగర్: సాక్షి సెల్ఫీ విత్ గణేశ్‌కు జిల్లా వ్యాప్తంగా మంచి స్పందన లభించింది. చాలా మంది ఇళ్లు, కాలనీలు, అపార్ట్‌మెంట్లలో ప్రతిష్ఠించిన మట్టి వినాయక విగ్రహాలు, ప్రత్యేకంగా అలంకరించిన మండపాల వద్ద సెల్ఫీలు దిగి పంపించారు. స్థలాభావం చేత కొన్నింటిని మాత్రమే ప్రచురించగలిగాం.



గుబ్బ నవీన్‌కుమార్, కందూర్, అడ్డాకుల



శేరి వెంకటేశ్వర్‌రెడ్డి, సిద్ధివినాయక నగర్, కౌకుంట్ల



రవీందర్‌గౌడ్, అరుణ, లక్ష్మీనగర్‌కాలనీ, మహబూబ్‌నగర్



ఎదిరె ప్రమోద్‌కుమార్, రాధిక, బ్రాహ్మణవాడీ, మహబూబ్‌నగర్



ఎ.నిహారిక, సాయిమిత్రకాలనీ, ఏనుగొండ

సెల్ఫీ విత్ గణేశ్



మీరు పర్యావరణ పరిరక్షణలో భాగమై మట్టి గణేశుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించారా.. జిల్లాలోని అపార్ట్‌మెంట్, కమ్యూనిటీ లేదా ఇళ్లలో ప్రత్యేక ఆకృతుల్లో ఏర్పాటు చేశారా. అయితే మీ విగ్రహ ప్రత్యేకతలను 'సాక్షి'తో పంచుకోండి. మట్టి, ప్రత్యేక ఆకృతుల విగ్రహాలతో సెల్ఫీ తీసి వాట్సాప్ చేయండి. మీ పేరు, చిరునామాను స్పష్టంగా పంపించండి.
ఎంపిక చేసిన ఫొటోలను ప్రచురిస్తాం.

వాట్సాప్ చేయాల్సిన నంబర్
95056 96699

పున: నిర్మాణానికి సహకరించాలి



సమావేశంలో పాల్గొన్న భక్తులు

అడ్డాకుల: మూసాపేట మండలకేంద్రంలోని రామస్వామి గుట్టపై పూర్వకాలంలో నిర్మించిన రామలింగేశ్వరాలయం గుప్తనిధుల వేటలో ధ్వంసమైనందున పున:నిర్మాణం చేపట్టనున్నారు. అయ్యప్ప గుట్టపై ఈ మేరకు బుధవారం సమావేశం నిర్వహించారు. ఆయా గ్రామాల భక్తులు హాజరయ్యారు. పునర్నిర్మాణ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అస్కని నరేందర్ సాగర్, ప్రధాన కార్యదర్శిగా జంగం మధు, కోశాధికారిగా ముక్త నగేష్, ఉపాధ్యక్షులుగా శేఖర్, రాఘవేందర్, జగన్‌మోహన్, సహాయ కార్యదర్శులుగా సురేష్, శ్రీనివాస్‌గౌడ్, వి.కృష్ణయ్య, నాగరాజు, ప్రచార కార్యదర్శులుగా బల్లె వినోద్, మండ్ల కురుమూర్తిలను ఎన్నుకున్నారు. పునర్నిర్మాణానికి అందరు సహకరించాలని నూతన కమిటీ సభ్యులు కోరారు. కార్యక్రమంలో రైతు బంధు అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ శెట్టిశేఖర్, విశ్వేశ్వర్, కొండయ్య, నారాయణ, రాజేష్‌గౌడ్, యాదయ్యశెట్టి తదితరులు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో



మహబూబ్‌నగర్‌లో..



జడ్చర్లలో నాయకులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

జడ్చర్ల టౌన్: పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లోనే ఎస్సీవర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం నియోజకవర్గకేంద్రం 167వ నంబరు జాతీయరహదారిపై అంబేడ్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రిసతీష్, ఎంఎస్‌పీ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ జంగయ్య మాట్లాడారు. రాస్తారోకో భారీగా వాహనాలు నిలిచిపోవటంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. తరువాత స్వంతపూచీకత్తుపై విడుదల చేశారు. నాయకులు కరాటే శ్రీను, దగ్గుల బాల్‌రాజ్, రాజు, శివ, సురేష్, భీంరాజ్, వినోద్ పాల్గొన్నారు.
మహబూబ్‌నగర్ రూరల్: కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పోలే బాలయ్య డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టారు. నాయకులు ఖాదరయ్య, శ్రీరాములు, కుంటి కేశవులు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి



పోషణ మాసోత్సవంలో పౌష్టికాహారం ప్రదర్శన

మహబూబ్‌నగర్ రూరల్: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సీడీపీఓ ఎల్.శాంతిరేఖ అన్నారు. బుధవారం కోడూర్‌లో పోషణ మాసం నిర్వహించారు. వివిధ అంశాలపై సూచనలు చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అస్మత్ ఫాతిమా, బీఆర్‌బీ కోఆర్డినేటర్ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.